ఎన్నికల వేళ విస్తృత తనిఖీలు

- ఇప్పటికీ 3.51 కోట్ల నగదు సీజ్
- పోలీసు అథారిటీ ద్వారా 48.89 కోట్ల డబ్బు స్వాధీనం

హైదరాబాద్ సిటీ బ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌తో ఇప్పటివరకు హైదరాబాద్ జిల్లాలో మొత్తం రూ.3,51,65,450 నగదు స్వాధీనం చేసుకొన్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం ఒక్కరోజే రూ.లక్ష నగదును సీజ్ చేశామని పేర్కొన్నారు. పోలీస్ అథారిటీ ద్వారా ఇప్పటివరకు రూ.48,89,70,332 నగదును సీజ్ చేశామని వివరించారు. లా అండ్ ఆర్డర్ లైసెన్స్ కింద 4,561 ఆయుధాలను సేకరించామని తెలిపారు. 939 సీఆర్‌పీసీ కేసులు, 2,483 బైండోవర్, 2,427 నక్కస్ ఆపరేషన్లు చేసినట్టు వివరించారు. 2,110 నాన్ బెయిలబుల్ వారెంట్లను నమోదు చేశామని తెలిపారు. 5,498 వాల్ రైటింగ్‌లను, 84,273 పోస్టర్లను, 29,383 బ్యానర్లను తొలగించినట్టు చెప్పారు. ఇప్పటివరకు తొలగించామని. ఎక్సైజ్ శాఖ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద మలక్‌పేటలో 3, జూబ్లీహిల్స్‌లో 1 కేసులు నమోదయ్యాయని రోనాల్డ్ రోస్ తెలిపారు.

తెలంగాణకు మరో అవార్డు

- పీఎంఎఫ్‌ఎంఈ అమలులో ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక
- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు ప్రదానం

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. వరల్డ్ ఫుడ్ ఇండియా-2023లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం (పీఎంఎఫ్‌ఎంఈ) పథకం అమలులో అవుట్ స్టాండింగ్ ఫెర్ఫార్మర్ అవార్డు కింద తెలంగాణను కేంద్రం ఎంపిక చేసింది. వరల్డ్ ఫుడ్ ఇండియా కార్యక్రమం ఢిల్లీలో ఈ నెల 3 నుంచి 5 వర కు జరిగింది. ఢిల్లీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా రాష్ట్ర అధికారులు అఖిల్ గవార్, సుష్మ అవార్డును అందుకున్నా రు. వరల్డ్ ఫుడ్ ఇండియా-2023లో తె లంగాణ భాగస్వామ్య రాష్ట్రంగా ఉండ గా, నెదర్లాండ్ భాగస్వామ్య దేశంగా, జపాన్ ఫోకస్ కంట్రీగా ఉన్నది.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మతకల్లోలమే

- ఆ పార్టీ వస్తే పేకాట క్లబ్బు లొస్తయ్
- కాంగ్రెస్‌ను నమ్మితే ఎండమావే
- మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించాలి
- మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిని గెలిపించండి
- మల్కాజిగిరి, ఉప్పల్ సభల్లో మంత్రి హరీశ్‌రావు



బుధవారం ఉప్పల్ నియోజకవర్గ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో/ నేరేడ్‌మెట్/ఉప్పల్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరిలో మంచితనానికి, రౌడీయిజానికి మధ్య పోటీ జరుగుతున్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. డబ్బు చూసుకుని ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్న మైనంపల్లి పైసల మైనాన్ని మల్కాజిగిరి ప్రజలు ఓట్లతో కరిగించాలని పిలుపునిచ్చారు. మతకలహాలతో వందలాది మందిని పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్‌లో బండారి లక్ష్మణ్‌రెడ్డిని గెలిపించాలని.. తాను అండగా ఉండి నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని హామీచ్చారు. బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, ఉప్పల్‌లో వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో హరీశ్‌రావు మాట్లాడారు. 'ఇవాళ ఇంటింటికి మంచినీరు కేసీఆర్ ఇవ్వగా.. కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కల పడుడు ఎందుకు? అక్కాచెల్లెళ్ల పెండ్లి కోసం లక్ష రూపాయలు కేసీఆర్ ఇవ్వగా ఈ బీజేపోళ్లకు, కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కల పడుడు ఎందుకు? ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు లేకుండా హైదరాబాద్‌లో కనురెప్ప కొట్టినంత సేపు కూడా కరెంట్ పోకుండా కేసీఆర్ కరెంట్ ఇవ్వగా.. కాంగ్రెసోళ్లకు ఓటు వేసుడెందుకు? రిస్కల పడుడు ఎందుకు? మనం ఆగమైతే అభివృద్ధి ఉండదు. ఇంత మంచిగా ఉన్న హైదరాబాద్‌ను వారి చేతుల్లో పెడితే దయ్యాలపాలు చేసినవాళ్లమవుతాం. మన భవిష్యత్తు బాగుండాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి' అని అన్నారు.

మైనంపల్లిలా దిగజారి మాట్లాడలేను

గతంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో మైనంపల్లి హన్మంతరావును ప్రస్తుత మంత్రి మల్లారెడ్డి ఓడించారని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల్లో మైనంపల్లి ఓడిపోతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'మైనంపల్లిలా నేను దిగజారి మాట్లాడలేను. కొన్ని విలువలతో రాజకీయాల్లో ఉన్నాం. గౌరవంగా ఉంటాం. దిగజారి మాట్లాడుతున్న మైనంపల్లికి విజ్ఞులైన మల్కాజిగిరి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలి' అని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల కష్టాలన్నీ తీరాయని తెలిపారు. 'నేడు తాగునీటి కష్టాలు లేవు. కరెంట్ బాధలు లేవు. కర్ఫ్యూ లేదు. అనేక దేశాల నుంచి వచ్చిన వారంతా హైదరాబాద్‌ను మెచ్చుకుంటున్నారు' అని చెప్పారు. 'కాంగ్రెస్ హయాంలో ఎండకాలం వస్తే ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్ల లొల్లి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. కేసీఆర్ పాలనలోనే ఇది సాధ్యమైంది. పక్కనున్న కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో తాగడానికి నీళ్లు లేక ప్రజలు అల్లాడుతున్నారు. బెంగళూరు నగరంలో కరెంట్ కోతలు వెంటాడుతున్నాయి' అని వివరించారు. ఐటీలో కేటీఆర్ కృషితో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలకు సీఎం కుర్చీలాటలతోనే సరిపోతుందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే కారుకు ఓటెయ్యాలని కోరారు. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో అత్యాచారాలు, కిడ్నాప్‌లు అత్యధికంగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో మాత్రమే ఆడబిడ్డల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని అన్నారు.

కాంగ్రెస్ వస్తే పేకాట క్లబ్బులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేకాట క్లబ్బులు వస్తాయని, అందుకే కాంగ్రెస్ వద్దు, పేకాట క్లబ్బులు వద్దని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తూ.. గల్లీలో తిట్టడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఎండమావులను నమ్మినట్టేనని అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరికి మచ్చలేని రాజ న్న ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిండని..అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని చెప్పారు. ఈ సమావేశాల్లో మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ద్రోహులంతా ఏకమవుతుండ్రు

- కాంగ్రెస్‌పార్టీకి వైఎస్ షర్మిల, బీజేపీకి పవన్‌కల్యాణ్ మద్దతు
- వేరే పార్టీ వాళ్లకు ఓటు వేయొద్దు
- నేడు గజ్వేల్‌లో కేసీఆర్ నామినేషన్: హరీశ్‌రావు


బుధవారం బీజేపీ అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్, నవంబర్ 8: రాష్ట్రంలో తెలంగాణ ద్రోహులంతా ఏకమవుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండకపోతే నష్టపోతామని మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. రిస్క్ లేని కేసీఆర్ ప్రభుత్వాన్నే మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గజ్వేల్‌లో గురువారం సీఎం కేసీఆర్ నామినేషన్ వేయనున్న దృష్ట్యా బుధవారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో షర్మిల కాంగ్రెస్‌కు, పవన్‌కల్యాణ్ బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులు నేడు కాంగ్రెస్, బీజేపీ ముసుగులో తెలంగాణపై దాడికి కుట్ర చేస్తున్నాయని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.

డీకే శివకుమార్‌కు ధన్యవాదాలు

కర్ణాటకలో 5 గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నట్లు ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఒప్పుకొన్నందుకు తెలంగాణ ప్రజలంతా ఆయనకు ధన్యవాదాలు చెప్పాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. రేవంత్ 3 గంటల కరెంట్ చాలని చెప్పి, ఇప్పుడు మాట మార్చారని, తాను అలా అనలేదని బుకాయిస్తున్నాడని మండిపడ్డారు. అన్న మాటలను వీడియోల్లో తెలంగాణ ప్రజలంతా చూశారని అన్నారు. రైతులు 5 గంటల కరెంట్ కావాలనే వాళ్లు కాంగ్రెస్‌కు, 24 గంటలు కావాలనుకునే వాళ్లు బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ జడ్పీ చైర్మన్

అందోల్/జహీరాబాద్, నవంబర్ 8: అందోల్ నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. బీజేపీ వైఖరి, ఆ పార్టీలోని మరో నేత బాబుమోహన్ తీరుపై కొద్దిరోజులుగా అసంతృప్తితో ఉన్న ఉమ్మడి మెదక్ మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య ఆ పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనతోపాటు మరికొందరు పార్టీలో చేరగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్- బీజేపీలపై ప్రజలకు, ఆ పార్టీల నాయకులకు నమ్మకం పోయిందని అన్నారు. అంతకుముందు సంగారెడ్డి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి చింతల్‌గట్టు సుధీర్‌కుమార్, కోహీర్ మండల మాజీ ఎంపీపీ జంపల అనిత మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో గులాబీ కండువా కొప్పుకొన్నారు.

గంగుల ఎన్నికపై పిటిషన్ డిస్మిస్

- ఆధారాలు చూపలేదన్న హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ తరపున కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. గంగుల ఎన్నిక చెల్లదని పేర్కొంటూ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పిటిషనర్ పొన్నం చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపలేదని కోర్టు పేర్కొంది. 2018లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుంచి బీఆర్‌ఎస్ తరపున పోటీ చేసిన గంగుల కమలాకర్ పరిమితికి మించి ఎన్నికల ఖర్చు చేశారనే అభియోగాలతో పొన్నం ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ పూర్తిచేసిన న్యాయమూర్తి జస్టిస్ చిల్లకూర్ సుమలత బుధవారం తీర్పు వెల్లడించారు. గంగులపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలను పొన్నం చూపలేదని, కాబట్టి పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని తీర్పులో పేర్కొన్నారు. ఇదిలాఉండగా, గంగుల ఎన్నికను సవాలు చేస్తూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ దాఖలు చేసిన మరో ఎన్నికల పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరుపనుంది.

నేనూ సీఎం అభ్యర్థినే!

- కాంగ్రెస్ నేత మధుయాష్కీ
- ఇండియాటుడే చర్చలో వెల్లడి
- కాంగ్రెస్‌లో ఇప్పటికే అరడజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థుల జాబితా రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇప్పటికే తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి పదవిని ఆశించే నాయకులు అర డజను మందికిపైగా ఉండగా, తాజాగా ఆ జాబితాలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ కూడా చేరారు. ఆదివారం ఇండియా టుడే నిర్వహించిన రౌండ్ టేబుల్ డిబేట్‌లో తాను కూడా సీఎం అభ్యర్థినేనని ఆయన ప్రకటించుకున్నారు. 'కాంగ్రెస్ పార్టీలో చాలా మంది సీఎం అభ్యర్థులు ఉన్నారు..ఇంతకీ మీ సీఎం అభ్యర్థి ఎవరు?' అని డిబేట్ నిర్వాహకురాలు ప్రశ్నించగా.. 'నేనేందుకు కాదు' (వై నాట్ మీ) అని ఆమెను ఎదురు ప్రశ్నించారు. తాను కూడా సీఎం రేస్‌లో ఉన్నట్టు చెప్పకనే చెప్పారు. ఇప్పటికే తెలంగాణ నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, సీతక్క, సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుందూరు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జగ్గారెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు తామకు తామే సీఎం అభ్యర్థులుగా భావిస్తున్నారు.

జగన్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రావణ్‌కుమార్ ధర్మాసనం.. జోగయ్య చేసిన సవరణలను పరిశీలించి పిల్‌గా పరిగణించేందుకు అంగీకరించింది. పిల్‌కు నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారంటూ జగన్‌పై దాఖలైన కేసు విచారణను సీబీఐ జాప్యం చేస్తున్నదని ఆరోపిస్తూ హరిరామ జోగయ్య పిల్ వేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేలోగా ఈ కేసులను తేల్చేలా ఆదేశాలివ్వాలని ఆయన కోర్టును కోరారు. ఈ మేరకు హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, విచారణను వాయిదా వేసింది.

బీసీ సీఎం కంటే బీసీ బిల్లే ముఖ్యం

- దేశమంతా బీసీ బంధు పెట్టాలి
- ప్రధానికి ఆర్ కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)/ముషీరాబాద్: తెలంగాణ ప్రజలకు బీసీ ముఖ్యమంత్రి పదవి కంటే చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ల బిల్లే ముఖ్యమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య స్పష్టంచేశారు. బుధవారం ప్రధాని మోదీకి ఆయన లేఖ రాశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని 30 ఏండ్లుగా ఉద్యమాలు చేస్తున్న విషయాన్ని లేఖలో స్పష్టంచేశారు. ఇటీవల మహిళ బిల్లు పార్లమెంటులో పెట్టినప్పుడు బీసీ మహిళలకు సబ్ కోటా పెట్టాలని పలు పార్టీలు బీసీల పక్షాన మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతుగా ఉన్నాయని ఈ క్రమంలో బీజేపీ పార్టీకి ఉన్న అభ్యంతరం, అవరోధం ఏమిటని ప్రధానిని ప్రశ్నించారు.

OFFICE OF THE RETURNING OFFICER, TSMC ELECTIONS-2023
DM&HS Campus, Sulthanbazar, Hyderabad - 500 095.

No. TSMC.Elec./RO/5/2023 Dated: 08-11-2023.

All the Contesting Members / Voters of TSMC Elections 2023 are hereby informed that due to Model Code of Conduct in force for General Elections-2023, Counting of Votes for Telangana State Medical Council Elections-2023 which is scheduled on **01-12-2023** is postponed and the next Date of Counting will start from **11-12-2023** onwards till completion of Counting.

Sd/- **V. SRIHARI RAO,**
Returning Officer, TSMC Elections-2023.

PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY
Administrative Office: Rajendranagar : Hyderabad-30.
Telangana State, India

NOTIFICATION FOR ADMISSION INTO PG AND Ph.D. COURSES FOR THE AY-2023-24

Advt. No.8545/PG/2023 Date: 07-11-2023

ONLINE applications are invited for admission into PG and Ph.D. Courses for the AY 2023-24. The prospectus and other details are available on Unversity Website: **www.pjtsau.edu.in**

Sd/- M. VENKATA RAMANA
REGISTRAR

DIPR RO.No. 8267-PP/CL/ADVT/1/2023-24, Dt: 08-11-2023

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం, పబ్లిక్ హెల్త్ డివిజన్, మహబూబ్‌నగర్
సీల్డ్ కొటేషన్లు కోరుతూ ప్రకటన

దిగువ ఐటమ్‌ల కొరకు పబ్లిక్ హెల్త్ డివిజన్, మహబూబ్‌నగర్ పరిధిలో 19 ULBలలో అభివృద్ధి పనుల కొరకు కొటేషన్లు కోరబడుచున్నవి. 1) చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్ మరియు ఓపెన్ జిమ్ ఎక్విప్‌మెంట్ సరఫరా, డెలివరీ మరియు అమర్చుట. పేరు: జి. విజయ భాస్కర్ రెడ్డి, చిరునామా: O/o. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, మహబూబ్‌నగర్. మెయిల్ ఐడి:eephmbnr@gmail.com. సంప్రదించుటకు నం. 7331109832. సీల్డు కొటేషన్ల దాఖలుకు ఆఖరి తేది: 11-11-2023, సా. 4.00గం. తదుపరి, ఏవైనా స్పష్టీకరణలు అవసరమైనచో EE (PH) కార్యాలయం, మహబూబ్‌నగర్‌ను కార్యాలయ పనివేళలలో సంప్రదించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, మహబూబ్‌నగర్

DIPR RO.No. 2134-DP/CL/ADVT/1/2023-24, Dt: 08-11-2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర
నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నెం. మరియు తేది	పని పేరు	అంచనా ECV
EP No.03/CGM(E)/STP Circle-II/MOM-STPs-5 Years/2023-24, Dt: 03.10.2023 (2nd Call)	HMWSSB ... STP ...	రూ.206.91

(1) ... తేది: 08-11-2023.
(2) ... (Engg), STP సర్కిల్-II, HMWSSB, ..., హైదరాబాద్-04.
(4) ... http://www.eprocurement.gov.in లో ...

సం/- ... (Engg),
STP సర్కిల్ II, HMWS&SB, ..., హైదరాబాద్ 04, T.S.

ములుగులో కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

- బీఆర్‌ఎస్‌లోకి మహిళా జిల్లా అధ్యక్షురాలు
- సీతక్క నామినేషన్ రోజే మారిన ధనలక్ష్మి
- బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించిన పోచంపల్లి


కొమరం ధనలక్ష్మికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

మంగపేట, నవంబర్ 8: ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క నామినేషన్ దాఖలు చేసిన రోజే ఆమె పార్టీ మారడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజులుగా కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతుండటంతో ములుగు నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, రోడ్లు, భవనాల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో కొమరం ధనలక్ష్మి బీఆర్‌ఎస్‌లో చేరగా.. ములుగు ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మాట్లాడుతూ.. 60 ఏండ్ల సుదీర్ఘ పరిపాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అన్ని వర్గాల సంక్షేమ పాలన కేవలం ఒక్క సీఎం కేసీఆర్‌కే సాధ్యమని పేర్కొన్నారు. ధనలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితురాలినై బీఆర్‌ఎస్‌లో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేశ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు వలీబాబా, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో టికెట్ల కల్లోలం

- బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల సీనియర్లకు అధిష్ఠానం మొండి 'చేయి'
- మనస్తాపంతో కాసుల ఆత్మహత్యాయత్నం
- పోటీ చేస్తానన్న సౌదాగర్ గంగారాం

బాన్సువాడ/పెద్దకొడప్‌గల్, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కల్లోలం చెలరేగుతున్నది. బాన్సువాడ, జుక్కల్ టికెట్ల కేటాయింపు వ్యవహారం.. ఆశావహుల ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. వివరాల్లోకి వెళ్తే.. బాన్సువాడ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసుల బాలరాజు ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. అయితే.. అధిష్ఠానం ఆయనకు టికెట్ ఇవ్వకుండా.. ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎల్లారెడ్డికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి ఇచ్చింది. ఈ మేరకు అధిష్ఠానం తీరును నిరసిస్తూ.. బుధవారం బాన్సువాడలోని తన నివాసంలో బాలరాజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కాసుల.. పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి పోరాటాలు చేసిన తనను కాదని.. ఎక్కడి నుంచో వచ్చిన ఏనుగు రవీందర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై కన్నీరుపెట్టుకున్నారు. ఇంతలో.. ఇంట్లోకి వెళ్లి కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని తట్టుకోలేక పురుగుల మందు తాగారు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు, అనుచరులు ఆయనను బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం భాస్కర్‌రెడ్డి హుటాహుటిన దవాఖానకు చేరుకొని కాసులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాలరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచన మేరకు కాసులను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు.. జుక్కల్ కాంగ్రెస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు చెలరేగాయి. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు సౌదాగర్ గంగారాంకు కాకుండా కాంగ్రెస్ అధిష్ఠానం లక్ష్మీకాంతరావుకు టికెట్ ఇచ్చింది. మనస్తాపానికి గురైన గంగారాం.. కార్యకర్తల కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని ప్రకటించారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని తన నివాసంలో నియోజకవర్గ కార్యకర్తలతో గంగారాం సమావేశమయ్యారు. స్వతంత్రంగా, కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు వేస్తానని చెప్పారు. కాంగ్రెస్ తరపున ఎందుకంటే లక్ష్మీకాంతారావు ఎస్సీ కాదు బీసీ అని పేర్కొన్నారు.

రేవంత్ పెద్ద చీటర్

- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట, నవంబర్ 8: రేవంత్ పెద్ద చీటర్ అని, రాజకీయ వ్యాపారుల ముఠాకు బాస్ అని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలోని ఓ ప్రైవేటు స్థలంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జెండా మోసిన సీనియర్ నాయకులకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. రేవంత్, ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆహ్వానం మేరకు తాను రెండేండ్ల క్రితం కాంగ్రెస్‌లో చేరానని, అప్పటి నుంచి నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ పనిచేశానని చెప్పారు. పార్టీ చేపట్టిన సర్వే ప్రకారం మొదట టికెట్లు ఇస్తామని ప్రకటించిన రేవంత్.. ఇప్పుడు మాటతప్పారని మండిపడ్డారు. అశ్వారావుపేట టికెట్‌ను ప్రజామోదం లేని నేతకు ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రాజకీయ వ్యాపారం చేసే వ్యక్తులకే ప్రాధాన్యమిస్తున్నారని, అందుకే గాంధీభవన్‌లో ఇప్పటికీ నిరసనలు కొనసాగుతున్నాయని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

దీపావళి శుభాకాంక్షలతో...
ఈనెల 17న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ | జిపిఆర్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | ఏషియన్‌రాధిక - కాప్రా | సినీ స్క్వేర్ - ఉప్పల్ | సినీప్లానెట్ - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | మంజీర మాల్ - కూకట్‌పల్లి | CCPL - మల్కాజ్‌గిరి | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | మంత్రామాల్ - అత్తాపూర్ | సుధ - శాలిబండ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్ | షా కాంప్లెక్స్ - చింతల్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | మరియు మీ అభిమాన థియేటర్లలో

VRP Creation Thro: ABR FILM DISTRIBUTOR, Srinivas: 73374 06915

నేడే చూడండి

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00PM | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30AM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.00PM | టివోలి - సికింద్రాబాద్ 10.50PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.30AM | PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00PM | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 5.00PM | PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.35PM | PVR గలేరియా - పంజాగుట్ట 5.00PM | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM | PVR పివిఆర్ - మూసారంబాగ్ 5.00PM | PVR ఐకాన్ - హైటెక్ సిటీ 2.05PM | PVR ATRIUM - గచ్చిబౌలి 4.50PM | PVR ఎస్2 - మల్లాపూర్ 7.40PM | మంజీర మాల్ - కూకట్‌పల్లి 3.00 | మంత్రామాల్ - అత్తాపూర్ 3.00 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.50PM | సత్యనెక్లెస్ - కవాడిగూడ 10.50PM | మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 7.40PM | మిరాజ్ - ఐడిపిఎల్ 7.40PM | అమీర్‌పేట్ 1.00,7.00 | ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.15PM | జిపిఆర్ - కూకట్‌పల్లి 4.35PM | రాధిక - కాప్రా 10.50PM | సినీప్లానెట్ - కొంపల్లి 4.45PM | ఎఎంబి - గచ్చిబౌలి 12.55PM | ఎఎఎ - అమీర్‌పేట్ 4.10PM | గచ్చిబౌలి 3.00,8.00
పివిఆర్‌యస్2 - వరంగల్, గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్, పివిఆర్ వేణు - నిజామాబాద్, తిరందాజ్ ఎ/సి - కరీంనగర్, పివిఆర్ సినిమాస్ ఎ/సి - ఆర్మూర్

నేడే చూడండి

సప్తగిరి 70 ఎ/సి - ఆర్టీసీ క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15 | సికింద్రాబాద్ 10.50,10.40 | ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 6.45PM | ఎఎంబి - గచ్చిబౌలి 10.30,7.30 | అమీర్‌పేట్10.20,7.25 | జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30PM | రాధిక - కాప్రా 7.20PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,7.20 | సినీప్లానెట్ - కొంపల్లి 7.20PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25PM | PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.20,8.05 | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,7.45 | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.35 | PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.40,7.35 | PVR గలేరియా - పంజాగుట్ట 10.30,7.35 | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.45,4.30 | PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.20,7.25 | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.20,4.20 | PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,5.00 | PVR ATRIUM - గచ్చిబౌలి 11.10,10.40 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,8.05 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,8.05 | విజయలక్ష్మి-ఎల్‌బినగర్ 11.10AM | PVR ఎస్2 - మల్లాపూర్ 10.20,4.20 | మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20,4.20 | మిరాజ్ - ఐడిపిఎల్ 10.20,4.20 | మంజీర మాల్ - కూకట్‌పల్లి 12.00,10.50 | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 12.00,4.30 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,8.20 | INOX బంజారాహిల్స్ 11.30,8.00PM | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.30,8.00 | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.15,10.30PM | INOX సత్యనెక్లెస్ - కవాడిగూడ 10.30,8.00PM | INOX అశోక - వై.జంక్షన్ 11.00,8.00PM | AMR మౌలాలి 1.45,8.15PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00,7.00 | ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.00,8.00
పివిఆర్‌యస్2 - వరంగల్, పివిఆర్ వేణు - నిజామాబాద్, పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్, తిరుమల ఎ/సి - కరీంనగర్, పివిఎన్‌సినీమ్యాక్స్ - నల్గొండ